# కర్నూలు I నంద్యాల వార్త

26 జూన్ 2025 | గురువారం | పేజీలు 4


## తొందర్లోనే బైపాస్ పూర్తి : ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని జూన్ 25 ప్రభాతవార్త.**

ఆదోని పట్టణంలో బైపాస్ పనులు తొందర్లోనే పూర్తి చేసి ఆదోని ప్రజలకు సంక్రాంతి లేదా ఉగాది కానుకగా ఇస్తున్నా మని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. బుధవారం ఆదోనిలో జరుగుతున్న బైపాస్ పనులలో నాణ్యత ను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని బైపాస్ నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు ఎన్నో సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాం సందర్భంగా కాంట్రాక్టర్ ,అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్ని సమస్యలు ఉన్న బైపాస్ రోడ్డు తీరుతామని ఆరోజు కాంట్రాక్టర్కు మరియు బైపాస్ బాధితులకు ఆదోని ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి హామీ ఇవ్వడం జరిగింది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బైపాస్ పనులను సజావుగా జరిగే విధంగా పూర్తిస్థాయిలో నేను ఎమ్మెల్యే అయినాక చర్యలు తీసుకుని అధికారులతో ఎన్నో సమీక్షలు జరిపి విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు. బైపాస్ సమస్యను పరిష్కరించి ఆదోనిలో ఉన్నటువంటి పెద్ద సమస్య ట్రాఫిక్ సమస్య నుండి విముక్తి చేయాలని ఉద్దేశంతో ఒక సంకల్పం తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ బైపాస్ విషయంలో గత ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అక్రమాలు అన్ని ఇన్ని కాదనీ సాయి ప్రసాద్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బైపాస్ ఏర్పాటులో అక్రమాలు జరిపిన ప్రతి ఒక్కరికి చట్ట పరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.



## మంత్రి మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని వారి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు పలు రాజకీయ అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి ఫ్లో లీడర్ మహబూబ్ వలి , చింతకుంట్ల విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్వీయరక్షణపై అవగాహన



**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాలమేరకు బుధవారం నంద్యాల జిల్లా హెడ్‌క్వార్టర్ ఇంచార్జి, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జయరాం నంద్యాల బాలాజీ కాంప్లెక్సు లోని రావూస్‌మహిళా కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 112, 1930 సైబర్‌నేరాలపై అవగాహన, బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, రా ్యగింగ్, ఆడపిల్లలపై జరుగుతున్న నేరాలు, ఆపద సమయంలో ఎలా స్వీయరక్షణ పొందాలి అన్న అన్న అంశాలపై అవగాహన కల్పించారు. శక్తిటీం, శక్తియాప్‌లపై అవగాహన కల్పించి ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని ఫీచర్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, మహిళాకానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ క్లాస్ రూమ్‌లు..!

- ఒక్కో తరగతిలో వందల మంది విద్యార్థులు
- అధిక ఫీజులు... అడ్డగోలు నిబంధనలు
- మెరిట్ స్టూడెంట్స్ కు మాత్రమే ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులు గతి అంతే..
- ప్రచారంతో మాయలు





**కార్పొరేట్ క్లాస్ రూములు చూస్తేనే సాధారణంగా తల్లిదండ్రులకు అబ్బో అనిపిస్తుంది... అది కేవలం పైపై మాయ మాత్రమే... అసలు చదువు చెప్పడంలో కార్పొరేట్ హంగామా కాకుండా కేవలం మాయ మాత్రమే ఉంటుంది... అదే మాయలో నిబంధనలు పక్కనపెట్టి విద్యార్థుల నుంచి రకరకాల ఫీజుల పేర్లతో దోచుకుంటున్నారు. అరికట్టాల్సిన అధికారులు కార్పొరేట్లకు సలాం కొడుతున్నారని విమర్శలున్నాయి. సలాం కొట్టినా.. కొట్టకపోయినా దోపిడి అరికట్టకపోవడం అధికారుల వైఫల్యముగా చెబుతున్నారు. కొన్ని పాఠశాలల్లో తరగతి గదులు చూస్తే తీవ్ర అసహనం వస్తుంది. తరగతి గదుల్లో ఉండాల్సిన విద్యార్థుల సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో విద్యార్థులను ఉంచుతున్నారు. అందులో ఏ విద్యార్థి పాఠం వింటున్నాడు. ఏ విద్యార్థి పాఠం వినడం లేదో కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. ఇదంతా కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో జరుగుతున్న దుర్మార్గం.. కానీ పరిశీలించి సరి చేయాల్సిన అధికారులు ఏం చేస్తున్నారో.. ఎవరికీ తెలియడం లేదు.**

**కర్నూలు, జూన్ 25, ప్రభాతవార్త :**

విద్యారంగం వ్యాపారానికి వేదికగా మారిపోయిందన్న వాస్తవం మరోసారి స్పష్టమవుతోంది. కొన్ని కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు పూర్తి లాభాపేక్షతో విద్యార్థులను దోపిడీకి గురి చేస్తున్నాయి. ఫీజులు, పుస్తకాలు, కోచింగులు, ఏసీ క్లాస్ రూములు అంటూ పలు రకాలుగా దోచుకుంటున్నప్పటికీ.. అధికారులు మోనంగానే ఉంటున్నారు. లక్షల్లో ఫీజులు, నకిలీ హాజరు పట్టికలు, మానసిక ఒత్తిళ్లు.. ఇవన్నీ రోజువారీ వ్యవహారంగా మారిపోతున్నాయి. ఇంటర్మీడియట్ చదువు పేరుతో తల్లిదండ్రులపై లక్షల రూపాయల భారం మోపుతున్నారు. నీట్, జేఈఈ ఇంటెగ్రేటెడ్ కోచింగ్‌ఖి, ఇంటెన్సివ్ క్లాసులు తదితర పేర్లతో సంవత్సరానికి రూ.లక్షలు వసూలు చేస్తున్నారు. తగిన బిల్స్ కానీ రిసీట్లు కానీ ఉండడం లేదు. ప్రభుత్వ ఫీజు నియంత్రణ మార్గదర్శకాలు పూర్తిగా పక్కనపెట్టబడుతున్నాయి. నిబంధనల మేరకు ఒక్కొక్క క్లాస్ రూమ్ లో 40 నుంచి 60 మంది విద్యార్థులు మాత్రమే ఉండాలి. కానీ ఇక్కడ 100 నుంచి 200 మంది విద్యార్థులు ఉంటున్నారు. 200 మంది విద్యార్థులను మూడు సెక్షన్ లుగా విభజించాల్సి ఉంటుంది. అయితే ఒక్కో సెక్షన్ కు.. రోజుకు ఐదు సబ్జెక్టులకు ( ఐదు పీరియడ్లకు) ఐదుగురు ఉపాధ్యాయులు చొప్పున మూడు సెక్షన్లకు 15 మంది ఉపాధ్యాయులు కావాలి. కావున అందరిని ఒకే తరగతి గదిలో కుక్కి ఐదుగురు ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇలా అధిక సంఖ్యలో విద్యార్థులను ఉంచే క్లాస్ రూమ్ లు రెండు, మూడు ఉంటాయి. అంటే సుమారు 6 సెక్షన్లుగా విభజించేంత సంఖ్యలో విద్యార్థులు ఉంటారు. అంటే ఎంతమంది ఉపాధ్యాయులు కావాలో అంచనా వేయవచ్చు. ఇక ఒక్కోదానికి ఒక పేరు ఉంటుంది. ఒకదానికి టాపర్ బ్యాచ్ అయితే... మరో దానికి సూపర్ బ్యాచ్.. మరో దానికి డూపర్ బ్యాచ్.. ఇలా రకరకాల పేర్లు పెట్టి బ్యాచులుగా విభజించి పెద్ద సంఖ్యలో విద్యార్థులకు కొద్దిమంది ఉపాధ్యాయులతో పాఠాలు చెప్పిస్తూ పబ్బం గడుపుతున్నారు. ఇక్కడ ఇంకో విచిత్రం ఉంటుంది. పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు పదిమంది ఉంటే... పాఠాలు చదివించే జూనియర్ లెక్చరర్లు 30 మంది ఉంటారు. వారికి సరైన క్వాలిఫికేషన్ ఉండదు.

• వివరాలు 2లో

## మధ్యాహ్నం భోజనాన్ని ఆకస్మిక తనిఖీ

: విద్యార్థులతో కలసి భోజనం చేసిన సబ్ కలెక్టర్.



**ఆదోనిజూన్ 25 ప్రభాతవార్త :**

ఆదోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హై స్కూల్ లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని బుదవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ డీఈవో శామ్యూల్ పాల్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం, అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంపై సామాజిక మాధ్యమంలో వస్తున్న వార్తలను చూసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది అన్నారు. ముఖ్యంగా విద్యార్థుల హాజరు పట్టిక, భోజనానికి సంబంధించిన రికార్డ్స్ తనిఖీ చేసి, విద్యార్థులతో ప్రభుత్వ అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని గూర్చి చర్చించడం జరిగిందన్నారు. ఏదైనా సమస్యలు ఉన్నాయా, విద్యార్థులకు శుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి పాఠశాల పాటించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో శామ్యూల్ పాల్, డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లోన్ ఇప్పించలేదంటూ వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- వ్యక్తితో రూ.70 వేలు అధికారులు అక్రమ వసూళ్లు
- వ్యక్తి ఆస్పత్రికి తరలింపు - వ్యక్తికి తప్పిన ప్రాణాపాయం



**మంత్రాలయం, జూన్25, ప్రభాతవార్త;**

ఐకేపీ అధికారులు సకాలంలో లోన్ ఇప్పించలేదంటూ ఓ వ్యక్తి ఆత్మహ్యాయత్నానికి పాల్పడ్డాడు. అయితే వ్యక్తికి ప్రాణాపాయం తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి... మంత్రాలయం ఏపీఎంగా ఉన్న అధికారి కౌతాళం మండలం ఏపీఎంగా విధులు నిర్వహించిన సమయంలో వందగల్లు గ్రామానికి చెందిన బసవరాజు అనే వ్యక్తి వద్ద నుంచి వీబీకే ద్వారా మొత్తం రూ.70 వేలు లంచంగా తీసుకున్నట్లు తెలిసింది. ఇందుకు ఓ బ్యాంకు తరపున రూ.5 లక్షలు లోను ఇప్పిస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయతే సుమారు మూడు నెలలు కావొస్తున్నా నేటివరకు లోను చేయలేదని తెలిసింది. ఇందుకుగానూ తీవ్ర మనోవేదనకు గురైన బసవరాజు బుధవారం మంత్రాలయం ఐకేపీ కార్యాలయం వద్ద తనవెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అక్కడే ఉన్న ఐకేపీ సిబ్బంది అంబులెన్సులో వ్యక్తిని మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. వ్యక్తికి ప్రాణాపాయం తప్పడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## జిఎస్‌టి రెవెన్యూ ఆదాయాన్ని పెంచాలి : జిల్లా కలెక్టర్



**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో జిఎస్‌టి, రెవెన్యూ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో జిఎస్‌టి ఆదాయాన్ని పెంచడానికి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆర్థికవనరుల అభివృద్ధికి పలు సూచనలు ఇచ్చారన్నారు. ఆదాయం పెంచడానికి సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో సుమారు 12,033 మంది పన్ను చెల్లింపుదారులు ఉన్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని, సిబ్బంది ప్రొపెషనల్ టాక్స్ లోనికి వచ్చారా అన్నది చూడాలన్నారు. వస్తువులు గూడ్స్‌కు సంబంధించి రూ.40లక్షలు, కాంట్రాక్టు సర్వీసులకు సంబంధించి రూ.20లక్షలు దాటిన వివరాలు తెలపాలన్నారు. మైనింగ్ లీజులకు సంబంధించి జిఎస్‌టి వసూలు అయ్యేలా చూడాలన్నారు. అంతకు ముందు వాణిజ్యపన్నులశాఖ జాయింటుకమీషనర్ ఎం.సుధాకర్‌రావు, డిప్యూటీ కమీషనర్ పి.సురేష్‌లు, వాణిజ్యపన్నులశాఖ విధివిధానాలు , జిఎస్టీ నిర్వహణ, జిఎస్‌టి ట్యాక్సేషన్, తదితర అంశాలను పవర్ పాయింటు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్‌రాణా, జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్, నంద్యాల వాణిజ్యపన్నులశాఖ సహాయ కమిషనర్లు లక్ష్మీనాయక్, సుజిత, ఆర్‌డిఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, మున్సిపల్ కమీషనర్లు, ఎల్‌డిఎం, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమీషనర్‌తో మంత్రి ఫరూక్ సమీక్ష

**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మున్సిపల్ కమీషనర్‌తో రాష్ట్రన్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ తన కార్యాలయంలో (రాజ్‌టాకీస్) బుధవారం నంద్యాల పట్టణ అభివృద్ధిపసై సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని మంత్రి సూచించారు.



## నంద్యాల జిల్లాను ప్రమాదాల రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల జిల్లాను ప్రమాదాల రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలని జిలా ్ల కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌ల ఓనీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణాతో కలిసి జిల్లా స్థాయి రహదారి భద్రత సమన్వయక సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. రెండునెలల్లో జరిగిన ప్రమాదాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు , జాతీయరహదారిలో అన్ని మీడియస్ ప్రాంతాల్లో లైటింగ్‌ఏర్పాట్లపై సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు స్పీడ్‌బ్రేకర్లు, సైన్‌బోర్డులు, సిసికెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ హిట్‌అండ్ రన్ కేసుల వివరాలతో పాటు వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ గన్ వినియోగిస్తే ప్రమాదాలు తగ్గుతాయని సూచించారు. ఈ సమావేశంలో నంద్యాల ఎఎస్పి మందజవాలి, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్‌కుమార్, ఆర్ అండ్‌బి ఇఇ శ్రీధర్‌రెడ్డి, నంద్యాల మున్సిపల్ కమీషనర్ శేషన్న, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యరెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ, నేషనల్ ప్రాజెక్టు డైరెక్టర్లు, సంబంధిత శాఖ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు

**గడివేముల, జూన్25, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన గడివేములకు చెందిన అంగన్‌వాడీ స్కూల్ ఆయా గువ్వల శ్రీదేవి తన కుమార్తె రజిత కనిపించడం లేదని బుధవారం ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి తెలిపారు. ఈనెల 24వ తేదీన ఉదయం 9 గంటలకు అంగన్‌వాడీ స్కూల్‌కు తల్లి శ్రీదేవి డ్యూటీ నిమిత్తం వెళ్లిందని, సాయంత్రం 4;30 గంటలకు తిరిగి ఇంటికి వచ్చి చూడగా కుమార్తె లేదన్నారు. బంధువులు, చుట్టుపక్కల వారికి సమాచారం అందించినా ఎక్కడా ఆచూకీ లభించలేదని, చివరకు పోలీస్‌స్టేషన్‌లో తల్లి గువ్వల శ్రీదేవి ఫిర్యాదు చేసిందన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

# అప్నా..అరాచకం..!

- ప్రతిపక్షాల పైకి అనుచరులను ఉసిగొల్పటంలో ప్రసిద్ధి
- కన్ను పడితే చాలు భూముల కబ్జా
- కిరాయి సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని మరీ అ(ప్నా)క్రమాలు
- అధిష్ఠానం వరకు వెళ్లిన (అప్నా) దందా..!
- ప్రభుత్వ పెద్దల అండదండలతో రెచ్చిపోతున్న వైనం
- సోషల్ మీడియా లో దందాలపై పోస్టు పెడితే దాడులా.?
- తెలుగు తమ్ముళ్లు తరలిపోతున్నారంటున్న కోనేరు
- ఎమ్మిగనూరులో అప్నా తీరు..!







మనదే రాజ్యం.. దోచుకోవడమే ధ్యేయం.. మళ్లీ అవకాశం వస్తుందో రాదో.. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు.. అన్న రీతిలో అధికార పార్టీ నాయకులు పలువురు అక్రమాల దందాలతో చెలరేగిపోతున్నారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకుంటూ రెచ్చిపోతున్నారు. ఇసుక, మట్టి తవ్వకాలు, సివిల్ సెటిల్ మెంట్లు, ఉద్యోగుల బదిలీలు, రియల్ ఎస్టేట్, ఇలా అదీ ఇదీ అన్న తేడా లేకుండా.. ఎక్కడ ఆదాయం వస్తుందనుకుంటే అ(ప్నా)క్కడ గద్దల్లా వాలిపోతున్నారు. కీలక నాయకులకు వాటాలు ముట్టచెప్పి అధికారమే అండగా అనుచరులు రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో వారి ఆగడాలకు అడ్డు చెప్పే అధికారులను బెదిరించడానికి సైతం చోటామోటా నాయకులు జంకడం లేదు. ఫిర్యాదు చేసే వారిపై రక్షణ శాఖ సహకారంతో కౌంటర్ కేసులు పెట్టించి బాధితులనే భయభ్రాంతులకు గురిచేస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.



**కర్నూలు, జూన్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:**

పచ్చగా ఉండే పల్లెల్లో కూడా గ్రూపు రాజకీయాలను ప్రోత్స హించి అగ్గిరాజేసి పబ్బం గడుపుకోవడానికి కూడా అప్నా వెనకాడడం లేదని తెలుస్తోంది. ఈయన పాలనతో విసుగు చెందిన కొంతమంది సీనియర్ నాయకులు పార్టీకి రాజీనామా చేస్తున్న తీరు టిడిపి నాయకులను ఆందోళనకు గురి చేస్తుంది. అంతేకాకుండా అధికార పార్టీకి సంబంధించిన విషయాలను ఈ మధ్య కాలంలో సోషల్ మీడియా లో పోస్టు చేసినందుకు గాను ఆ వ్యక్తిని కొంతమంది అప్నా అనుచరులతో దాడి చేయించినట్లు సమాచారం. ఆయన కన్ను పడితే అక్కడ భూములు కబ్జా కావాల్సిందే.. ధనదాహానికి కొండలు, గుట్టలు కరిగిపోవాల్సిందే.. ఆయన దందాకు అధికారులు జీ హుజూర్ అనాల్సిందే.. ఏ లావాదేవీ జరగాలన్నా ఆయనకు కప్పం కట్టాల్సిందే. ఆయన సెటిల్మెంట్లకు ఎంతటివారైనా తలొగ్గాల్సిందే. ఆరాచకానికి పేటెంట్ తనదే అన్నట్లుగా వ్యవహరించే నాయకుడు అధికార దురహంకారంతో రెచ్చిపోతున్నాడు. ముంబయి మహానగరాన్ని మాఫియా డాన్లు ఒకప్పుడు అండర్ వరల్డ్ ఉండి వణికిస్తే.. ఈ అప్నా నాయకుడు ప్రజాజీవితంలో ఉంటూనే ఆ డాన్లను మించిపోయేలా మాపియా నడిపిస్తున్నారు. ఈ దందాల్లో....

• వివరాలు 2లో

## నత్తనడకన సాగుతున్న.. బస్టాండు అభివృద్ధి పనులు..!

- రూ.30 లక్షలు మంజూరు చేసిన ప్రభుత్వం
- మరుగుదొడ్లు లేక భక్తుల ఇబ్బందులు
- పర్యవేక్షణ మరిచిన అధికారులు
- పనులు ఎప్పటికి పూర్తయ్యేనో..

**మంత్రాలయం, జూన్25, ప్రభాతవార్త;**





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఉన్న ఆర్టీసీ బస్టాండులో అభివృద్ధి పనులు నత్తనకడన సాగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండు అభివృద్ధికి ప్రభుత్వం సుమారు రూ.30 లక్షలు మంజూరు చేసింది. ఇందులో భక్తులు, ప్రయాణికులకు మరుగుదొడ్ల నిర్మాణం, నూతన కుర్చీలు, టెలివిజన్‌లు, ఫ్యాన్‌లు, ఫోకస్ లైట్లు తదితర సౌకర్యాలు కల్పించే నిమిత్తం ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అయితే బస్టాండులో అభివృద్ధి పనులు ప్రారంభించి సుమారు రెండు నెలలు కావొస్తోంది. అయినా కూడా నేటివరకు పనులఉ పూర్తి కాలేదు. ముఖ్యంత శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులు, సుదూర ప్రాంతాల నుంచి మంత్రాలయంకు వచ్చే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే 20 ఫోకస్ లైట్లు అమర్చగా విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. 20 ఫ్యాన్‌లు అమర్చి ప్రయాణికులకు అందు బాటులోకి తెచ్చారు. నాలుగు టెలివిజన్‌లు అమర్చారు. అదేవిధంగా నూతన కుర్చీలను సైతం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బస్టాండులో వివిధ రకాల మరమ్మతు పనులు జరుగుతున్నాయి. జూలై ఒకటో తేదీలోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని నిబంధనలు ఉన్నాయి. అయితే అధికారులు, కాంట్రాక్టర్లు పర్యవేక్షణ లేకపోవడంతో పనులు ఆలస్యమ వుతున్నట్లు ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని భక్తులు, ప్రజలు కోరుతున్నారు.

# సికిల్ సెల్ ఎనిమీయా వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్

**– జిల్లాలో 40 వేల మందికి సికిల్ ఎనిమీయా పరీక్షలు**
**– 2047 సంవత్సరానికి సికిల్‌సెల్ ఎనిమీయా సంపూర్ణ నివారణ**



**వెలుగోడు, జూన్ 25, ప్రభాతవార్త:** జిల్లా సికిల్‌సెల్ ఎనిమీయా వా ్యధి నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్ఓ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మోత్కూరు ప్రభుత్వ వైద్యశాలతో పాటు వెలుగోడు పట్టణ చెంచుకాలనీలోని గిరిజన పాఠశాలలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించి వైద్యపరీక్షలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధి 2047 సంవత్సరానికి పూర్తిగా నిర్మూలించడమే భారత ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈవ్యాధి వారసత్వంగా వచ్చే ఎర్రరక్త కణాల రుగ్మతల సమూహం అన్నారు. ఈకణాలు తక్కువ జీవిత కాలం కలిగి ఉంటాయని శరీరంలోని రక్తకణాలు తగ్గడానికి దారితీస్తుందన్నారు. వ్యాధి సోకిన వారికి రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ల పసుపురంగులోకి మారడం తీవ్రమైన కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అలసట తరచుగా వచ్చే అంటు వ్యాధులు, గర్భధారణ సమయంలో సమస్యలు లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఇప్పటికి జిల్లాలో 40 వేల మందికి పరీక్షలు నిర్వహించగా 12 మందికి ఈవ్యాధి గుర్తించడం జరిగిందన్నారు. వారికి ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల నిమిత్తం వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా చెంచుకాలనీలో గర్భిణి స్త్రీలకు అందుతున్న వైద్యసేవలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల వద్ద వున్న చెంచు కాలనీ కూడ సందర్శించారు. సచివాలయ ఉద్యోగి, ఎఎన్ఎం దుర్గా చెంచులకు అందిస్తున్న సేవలను తమకు సంతృప్తిని ఆమెను ఎటువంటి పరిస్థితుల్లో ఇక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ చేయకుండా అపాలని డిఎంహెచ్ఓ వెంకటరమణను కోరారు. అందులకు ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రయత్నిస్తామన్నారు. ఈయన వెంట ప్రో గ్రామ్ అఫీసర్ డాక్టర్ శ్రీజ, వైద్యులు ప్రసన్నలక్ష్మీ సుధాకర్‌రెడ్డి, నజీర్ అహమ్మద్, సిహెచ్ఓ నాగేశ్వర్‌రావు, సూపర్‌వైజర్లు మధుసూధన్‌రెడ్డి, శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పైపులైన్ ఏర్పాటు చేయాలని వినతి

**– పైపులైన్ల లీకేజీతో నీరు కలుషితమవుతున్నాయి – కాలనీవాసులు, సీపీఎం పార్టీ నాయకులు**



**ఆలూరు, జూన్25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన ఆలూరులోని ఎల్లార్తి రోడ్డులోని మగ్రిస్వామిమఠం ఏరియాలో పైపులైన్ లీకేజీ వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతునానన్ని, కొత్త పైపులైన్ వేయాలని సీపీఎం పార్టీ ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి.హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం ఆలూరు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్‌కు కాలనీవాసులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లా వెనక కొట్టాల, మగ్రిస్వామిమఠం ఏరియాలో ప్రజలు తాగునీటి కోసం పైపులైన్ వేసి 30 సంవత్సరాలు పైబడిన పైపులైన్ లీకై డ్రైయినేజీలో నీళ్ల వర్షపునీళ్ల తాగడానికి పైపులైన్‌లో రావడం వల్ల ప్రజలు ఆ నీటిని తాగడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ సమస్యను అనేకమార్లు సర్పంచ్, సెక్రటరీకి తెలియజేయడం కూడా జరిగిందని, సమస్య మాత్రం పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి, ప్రజలకు సక్రమంగా తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు. లేనిపక్షంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు కృష్ణ, విఠల్ శేఖర్, మగ్రిస్వామిమఠం కాలనీవాసులు గౌసియా, దుర్గమ్మ, చంద్రావతి, మంగమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర వ్యవసాయంతో రైతులకు లాభం

**– ఏవో పవన్ కుమార్ – పార్నపల్లె, సింగవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం**



**బండిఆత్మకూరు, జూన్ 25, ప్రభాతవార్త:** సుస్థిర వ్యవసాయంతో రైతులకు లాభం చేకూరుతుందని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. మండలంలోని పార్నపల్లె, సింగ వరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం అయా గ్రామ సచివాలయల్లో వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ అధ్వర్యంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకొని మొదలు పంటలు నూర్పిడి చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సుస్థిర వ్యవసాయం మరియు వ్యవసాయంలో అధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి రైతులు రసాయనిక ఎరువులు వాడడం తగ్గించి సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలని తద్వారా వ్యవసాయంలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు. కౌలు రైతులు సంబంధిత గ్రామ సచివాలయాల్లో గ్రామ రెవిన్యూ అధికారివద్ద కౌలు గుర్తింపు పత్రాలు పొందాలన్నారు. వెటర్నటి డాక్టర్ జోష్న మాట్లాడుతూ పశువులు కలిగిన రైతులు పశుగణన మరియు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని రైతులను కోరారు. అనంతరం సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్ కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఏపిసి ఇన్సురెన్స్ ఫీల్డ్ అసిస్టెంట్ వినయ్, సిబ్బంది మంజుల, గిరిధర్, గ్రామ సర్పంచ్ షబ్బీర్ అహమ్మద్, సూల రాణి, విఆర్వో కలాం, రైతులు పాల్గొన్నారు.

# అబ్దుల్‌కలాం నేషనల్ అవార్డుకు ఎంపికైన హిందీ పండిట్ ఎం.ఖాజాబేగ్

**– సిఎం,విద్యామంత్రి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు**




**వెల్దుర్తి, జూన్25, ప్రభాతవార్త:** అబ్దుల్‌కలాం నేషనల్ అవార్డుకు ఏపిలోని కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం, వెల్దుర్తి పట్టణానికి చెందిన హిందీ పండిట్, ఏపిలో ఇటీవల ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎం.ఖాజాబేగ్ ఎంపికయ్యారు. హైదరాబాద్‌కు చెందిన వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ చారిటీ అవార్డుల సెర్మని నిర్వహించారు. అబ్దుల్‌కలాం నేషనల్ అవార్డుతో ఖాజాబేగ్‌ను వరల్డ్ చారిటీ నిర్వాహకులు హైదరాబాద్ నగరంలో బుధవారం మోమెంటో పూలమాల, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. తాను తన వృత్తిని దైవంగా భావిస్తానన్నారు. తనవంతుగా సమాజానికి చేతనైన సేవ చేస్తానన్నారు. ఈ అవార్డు ఖాజాబేగ్‌కు దక్కడం కర్నూలు జిల్లాకు దక్కినట్లేనని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహ నాయుడు అన్నారు. విద్యార్థులను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దేందుకు అహర్నిశలు పాటుపడుతూ ఒక వైపు, మరోవైపు పలుమార్లు రక్తదానం చేస్తూ సేవాకార్యక్రమాలు చేస్తున్న ఘనత ఖాజాబేగ్‌కు దక్కుతుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడు ఖాజాబేగ్‌కు ఈ అవార్డు రావడం పట్ల జనసేన జిల్లానాయకులు నాయకల్లు బాబ్జి, వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ దాదిపోగు రాజేష్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు యాగంటిపల్లె శ్రీపెద్దమ్మ తల్లి 16 రోజుల పండుగ



**బనగానపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లెలో ఈనెల 13న జరిగిన శ్రీపెద్దమ్మ తల్లి జాతర ఘనంగా జరిపిన నేపథ్యంలో అమ్మవారికి 16 రోజుల పండుగను ఈనెల 26న గురువారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. 41 సంవత్సరాల తరువాత ఈనెల 13న శ్రీపెద్దమ్మతల్లి జాతరను నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని బనగానపల్లె రహదారిలో యాగంటిపల్లె పొలిమేర పరిధిలోని కృషివిజ్ఞాన కేంద్ర సమీపంలో నిమజ్జనం చేశారు. కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి నిమజ్జనంచేసిన ప్రాంతంలో అమ్మవారి విగ్రహానికి నిత్యపూజలు జరిగేలా ప్రత్యేక మండపం నిర్మించారు. ఈ సందర్భంగా అనవాయితీ ప్రకారం 16 రోజుల పండుగను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి అయ్యాయని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. 16 రోజుల పండుగ సందర్భంగా గ్రామపెద్దల యూత్ కమిటీ ఆధ్వర్యంలో న్యూక్యాటగిరి వృషభాల రాతిదూలం పందెములు ఏర్పాటు చేశామన్నారు.

# స్పష్టమైన జాబ్‌చార్టు ఇచ్చి బదిలీలు చేపట్టాలి

**చాగలమర్రి, జూన్ 25, ప్రభాతవార్త:**



గ్రామవార్డు సచివాలయాల అన్ని శాఖల ఉద్యోగులకు పదోన్నతుల చానెల్ కల్పించి స్పష్టమైన జాబ్‌చార్టు ఇచ్చి సర్వీసు నిబంధనలు అమలుచేసిన తర్వాతే బదిలీలు చేపట్టాలని సచివాలయ ఉద్యోగులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్‌కు వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుడూ బదిలీ ప్రక్రియ సీనియారిటీ మెరిట్ జాబిత విడుదల చేసి పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు, పెండింగ్ అరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియద్వారా ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏవిధంగా వినియోగించుకుంటుందో స్పష్టత ఇవ్వాలన్నారు. బదిలీ ఉద్యోగులు సొంతమండలాల్లో పనిచేసుకునే అవకాశం కల్పించాలని వారు కోరారు.

# వైపిపిఎం విద్యార్థుల ప్రతిభతో ట్రిపుల్ ఐటిలో స్థానం



**ఆళ్లగడ్డ, జూన్ 25, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2025 పదవతరగతి విద్యార్థులు ఎస్ అలి అబ్బాస్, షేక్ ఉమర్‌లు ట్రిపుల్ ఐటి ఇడుపులపాయ అలాగే శ్రీకాకుళంలో సీట్లు సాధించి విజయకేతనం ఎగురవేశారని ప్రధాన ఉపాధ్యాయులు పి వీర రాఘవయ్య తెలిపారు. ఈసందర్భంగా హెచ్ఎం వీర రాఘవయ్య బుధవారం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

# టీబీ ముక్తా భరత్ అభియాన్



**కర్నూలు, జూన్ 25, ప్రభాతవార్త :** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న టీబీ ముక్తా అభియాన్ కార్యక్రమం షరీన్ నగర్ యూ పీ హెచ్ సి పరిధిలోని సవారీ తోట సచివాలయం 77 పరిధిలో నిర్వహించారు. ప్రతి వార్డ్ లో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రి పూట చెమటలు, బరువు తగ్గిపోవడం, 60 ఏళ్ళు పైబడిన వారు, పొగ త్రాగువారు, మద్యం సేవించు వారు, పౌష్టికాహార లోపం ఉన్న వారికి అందరికి టీబీ గళ్ళ పరీక్షలు మరియు ఎక్సరేలు చేయించాలన్నారు. ఇందులో భాగంగా నిక్షయ్ శిబిరలు ఏర్పాటు చేసి జన భగీదారి లో భాగంగా వార్డ్ లోని ప్రజలకు టీబీ గురించి తెలియచేసి, టీబీ వ్యాధి గురించి ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలని, వీటితో పాటు ఎవరైనా నిరుపేద టీబీ రోగులకు గ్రామ స్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు. వైద్యాధికారి డా.చంద్ర కాలా



గారు, సచివాలయం అడ్మిన్ భాస్కర్ రెడ్డి , వార్డ్ ఇంచార్జి ఎస్కే శ్రీనివాసరావు గారు , పుల్లయ్య గౌడ్ గారు , శ్రీనివాసులు రెడ్డి గారు కుమ్మరి రామకృష్ణ ఏ రామకృష్ణ అన్వర్ శివ దను బీ సూపెర్వైసర్ ఇమాన్ బాషా ,పద్మావతి మేల్ హెల్త్ అసిస్టెంట్ జై కుమార్ ఆరోగ్య కార్యకర్త బి.కల్యాణి ,. ప్రమీల కుమారి ,ఆశ డి. భారతి , బి భారతి పాల్గొన్నారు.

# కౌలుదారులు కౌలు కార్డులు తీసుకోవాలి



**కొత్తపల్లె, జూన్ 25, ప్రభాతవార్త:** గ్రామాల్లో పొలాలు కౌలుకు తీసుకొని పంటలు చేసుకుంటున్న రైతులు కౌలు కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం తెలిపారు. బుధవారం మండలంలోని ఎదురుపాడు, గోకవరం గ్రామ రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు సాగుచేసే రైతులు విత్తనశుద్ది చేసుకోవాలని రైతులు పంట మార్పిడి పద్దతి పాటించాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి ఈకేవైసీ రైతులు వెంటనే పూర్తిచేసుకోవాలన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా చిన్నపుల్లారెడ్డి పొలం నందు ప్రకృతి వ్యవసాయంలో బీజామృతం స్వయంగా తయారుచేసి విత్తనశుద్ది చేసుకునే శాస్త్రీయ పద్దతులను వివరించారు. అనంతరం పశు సంవర్ధకశాఖ డాక్టర్ ఆశోక్ మాట్లాడుతూ పశువులకు సీజనల్ వ్యాధులకు వ్యాక్సిన్, నట్టల నివారణ టీకాలు సకాలంలో వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది ఇమాన్, మమ్మద్ షఫీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అయ్యమ్మ మరియు గ్రామ నాయకులు, రైతు సోదరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి విశేష పూజలు

**– త్వరలో ఆలయ నిర్మాణం పనులు**



**మద్దికెర, జూన్25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో కొలువుదీరిన కలియుగ ప్రత్యక్ష దైవం సంతాన వరదుడు, కోరిన కోర్కెలు తీర్చే దేవుడు, ఆరోగ్య ప్రధాత అయిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి బుధవారం అమావాస్య సందర్భంగా ఆలయ నిర్వాహకులు విజయ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే త్వరలో నిర్మించబోయే దేవాలయ నిర్మాణానికి సంబంధించి శిల్పి తమిళనాడుకు చెందిన నరసింహన్‌ను దేవాలయ నిర్వాహకులు, అలాగే భక్తులు సేవకులు ఏఎస్ఐ ఫణిరాజు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

# టీడీపీ ఇన్‌చార్జి చొరవతో బంటుపల్లిలో బోరు ఏర్పాటు

**– హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**



**దేవనకొండ, జూన్25, ప్రభాతవార్త;** ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు బంటుపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు పెద్ద వెంకటస్వామిగౌడ్, పరమేష్‌గౌడ్ పురుషోత్తం గౌడ్, కృష్ణయ్యగౌడ్, వెంకటేష్, నాగభూషణం, ఉరుకుంద, గ్రామస్తుల ఆధ్వర్యంలో బుధవారం బోరు వేయించారు. బోరు వేయించడం ద్వారా నీరు పుష్కలంగా పడ్డాయని తెలిపారు. గ్రామంలో బోరు వేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ ఎప్పటికప్పుడు కృషి చేస్తారని టీడీపీ నాయకులు తెలిపారు. బోరు ఏర్పాటుతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# చాకలిశ్రీను మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**–అఖిలభారత రజకసంఘం అధ్యక్షులు**



**చాగలమర్రి, జూన్ 25, ప్రభాతవార్త:** మండలంలోని చిన్నవంగలి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసులు బలవన్మరణం పై సమగ్రవిచారణ చేపట్టి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని అఖిలభారత రజకసంఘం జాతీయ అధ్యక్షులు మొగ్గఅనిల్ కుమార్ డిమాండు చేశారు. బుధవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాసులు ఆత్మహత్యపై పలు అనుమానాలు ఉన్నాయన్నారు. సమగ్రవిచారణ చేపట్టి కుటుంబానికి తగిన న్యాయం చేయాలన్నారు. ఈ విషయంపై స్థానిక ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ, మంత్రి బిసి.జనార్ధనరెడ్డి, దృష్టికి తీసుకువెళ్లగా తగిన న్యాయం చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. గ్రామగ్రామాన రజకులు సంఘాలను ఏర్పాటుచేసుకుని సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత ప్రతి రజకుడిపై ఉందన్నారు. అనంతరం చాగలమర్రి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని ఎస్ఐకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రజకసంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్ర, కార్యదర్శి కంబగిరిస్వామి, ఉపాధ్యక్షులు బాలుడు, రమణ, ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు ఆదినరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిఏఓ, జెసిలకు వినతి

**– ఎపి రైతుసంఘం**



**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా మిడుతూరు మండలం చౌట్కూరు గ్రామానికి చెందిన 47సంవత్సరాల మంగలిరామక్రిష్ణ పురుగులమందు సేవించి గుంటూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా గుంటూరు రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రామక్రిష్ణకు 6ఎకరాల సొంతపొలంనకు తోడు 16 ఎకరాల ఆంజనేయస్వామి మాన్యం భూమిని కౌలుకు తీసుకుని పొగాకు పంటవేసి సుమారు రూ.30లక్షలు అప్పులు చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక కంపెనీలు కొనుగోలు చేయక అప్పుల ఇచ్చినవారి ఒత్తిడి అధికం కావడంతో మంగళవారం సాయంత్రం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు ఎపి రైతుసంఘం నాయకులు పొగాకు కంపెనీలపై చర్యలు తీసుకోవడంతో పాటు రామక్రిష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని డిఏఓ, జాయింటుకలెక్టర్లకు బుధవారం వినతిపత్రాలు అందజేశారు.

# ఉచిత ఈఎన్టీ వైద్య పరీక్షలు ప్యాపిలి



**ప్యాపిలి, జూన్25, ప్రభాతవార్త;** ప్యాపిలి పట్టణంలోని వరుణ్ క్లినిక్ లో బుధవారం కర్నూల్ కిమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ చికిత్స చేయించుకోవాలని సూచించారు. రోగులకు ఎండోస్కోపీ పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్, కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్యాపిలి, జూన్25, ప్రభాత వార్త,:** రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ టి.శ్రీనివాసులు కోరారు. మండల పరిధి లోని పిఆర్.పల్లి, మామిళ్ళపల్లి గ్రామాలలో బుదవారం రైతులకు వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తన ఉత్పత్తి పెంపుదల కొరకు రైతులకు ఉచితంగా విత్తనాలను ఇస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విత్తనాల వల్ల అధిక దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, టిడిపి నాయకులు నాగేంద్ర, కోదండ రామయ్య, పుల్లయ్య, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పా..అరాచకం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎక్కడా తన చేతికి మట్టి అంటకుండా అంతా అనుచరులతోనే చక్కబెడుతున్నారు. అది కూడా ప్రశాంతతకు మారుపేరైన ఎమ్మిగనూరు నియోజకవర్గంలో. అధికార పార్టీలో ప్రజా ప్రతినిధి ఖిప్రభుత్వ పెద్దఖి అండ దండలతో తన అక్రమాలు, ఆరాచకాలు, దందాలను పక్క నియోజకవర్గాలకు సైతం విస్తరించింది. ప్రతిపక్షాల పైకి తన కిరాయిమూకలను ఉసిగొల్పుతుంటారు. ప్రశ్నిస్తే సొంత పార్టీ నాయకులపైనా దాడికి దూసుకెళ్తారు. ప్రత్యేక సైన్యాన్ని (రౌడీ గ్యాంగ్ లను) ఏర్పాటు చేసుకుని నియోజకవర్గ మంతా అడ్డగోలుగా దోచుకుంటున్నాడు. ఇక భూ దందా, రియల్ ఎస్టేట్, మట్టి, ఇసుక మాఫియా అంటే నియోజకవర్గం మొత్తం గుర్తొచ్చేది ఆయన పేరే. ప్రజాప్రతినిధికి మించి అపరిమిత అధికారాన్ని చెలాయిస్తున్న ఆ నాయకుడి ఆక్రమాలు, అరాచకానికి వ్యవస్థలు దాసోహమైపోయాయి. రియల్ ఎస్టేట్ అక్రమ వెంచర్ల నుంచి ప్రభుత్వ ఆదాయానికి కోట్లు కొల్లగొట్టిన ఘనుడు ఈ అప్పా నాయకుడనే చర్చ జోరుగా సాగుతోంది. నియోజకవర్గాల పరిధిలో ఆయన కను సన్నల్లోనే పెద్ద ఎత్తున దందా సాగుతోంది. కూటమి అధికారంలోకి వచ్చాక మండలాల పరిధిలోని కొండల నుంచి గ్రావెలను తరలించేసి కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. చర్యలు తీసుకోవాల్సిన రెవిన్యూ అధికారులను సైతం తన గుపెట్లో పెట్టుకొని కొద్ది విస్తీర్ణంలో తవ్వకాలకు అనుమతులు పొంది మొత్తం గుట్టలను గుల్ల చేస్తున్నాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమాలన్నీ వారితోనే..?అక్రమ దందాలు, అరాచకాల బాధ్యతలను కీలక అనుచరుల్లో ఒక్కొక్కరికి ఒక్కోటి అప్పగించారు. పోర్టు ఆధారంగా జరిగే అక్రమాలు, ఇంట్లో సెటిల్‌మెంట్లు, పోస్టింగ్ ల కోసం పైసా వసూల్, మట్టి, ఇసుక మాఫియా లాంటివన్నీ అప్పానే చూస్తారంటా. ప్రతిపక్షాలపై దాడులు, వారిని భయభ్రాంతులను చేయడానికి అవసరమైన జనాన్ని సమీకరించడం, కమీషన్లు వసూలు చేసే బాధ్యతను... ముగ్గురు చోటా నాయకులకు అప్పగించారు. దీంతో భూముల సెటిల్‌మెంట్లు, రియల్ ఎస్టేట్, కబ్జాల్లో కీలకంగా వ్యవహరిస్తున్నారంటా. అంతేకాకుండా ఈ ముగ్గురు చోటా నాయకులు పురపాలక సంస్థ, గ్రామీణ ప్రాంతాల పరిధిలోని వ్యవహారాలన్నీ చక్కబెడుతున్నట్లు సమాచారం.

**తెలుగు తమ్ముళ్ల తరలిపోతున్నారు..**

కోనేరు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కారణాలు ఏవైనా పార్టీని వదలిపోతున్నారు. ఇందుకు ఎమ్మెల్యే నాగేశ్వర నాగేశ్వరరెడ్డి సమాధానం చెప్పాలని మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ ఓ ప్రకటనలో సోషల్ మీడియా ద్వారా బుధవారం తెలియచేయడం జరిగింది. పార్టీ అధికారం లోకి వచ్చిన వెంబడే ఒక్కనాడు పార్టీ జెండా మోయని వారికి అనధికార పెత్తనం ఇవ్వడం, వైసీపీ నుండి వచ్చిన వారికి పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇవ్వడం పార్టీలో తెలుగు తమ్ముళ్లకు అసంతృప్తి తెచ్చి పెట్టింది. ఏ దందా లో కూడా తెలుగు తమ్ముళ్ల లాభపడింది లేదు. నాగేశ్వరరెడ్డిని నమ్ముకొని చాలా ఆలస్యంగా జ్ఞానోదయం పొందారు. కీ. శే. బీవీ మోహన్ రెడ్డి ఓటమి సమయంలో నేను ఆయనకు, పార్టీకి ఎంత అండగా ఉన్నానో మీకు, నాగేశ్వరరెడ్డి కి తెలియంది కాదు. మోహనరెడ్డి చివరి రోజుల్లోనే నాగేశ్వరరెడ్డి వ్యవహారం, నైజం నేను గ్రహించాను. ఆయనతో పనిచేయడం నా నైతికతకు సరిపోదని ఎదురుతిరిగాను. అయినా పార్టీని వీడలేదు.. ఇంకో పార్టీ లో చేరలేదు... నాగేశ్వరరెడ్డి పెట్టిన, పెట్టించిన పోలీస్ కేసులను ఎదుర్కొంటూనే వున్నాను. నాగేశ్వరరెడ్డిని అనేక సందర్భాల్లో విమర్శిస్తూ నిజాలు ప్రజలకు తెలుపుతూనేవున్నాను. ప్రతి విమర్శకు నాగేశ్వరరెడ్డి తన అనుచరులతో నాపై హేళనగా, నీచంగా విమర్శలు చేయించాడు.. గురురాఘవేంద్ర ఎత్తిపోతల మోటార్లు దొంగతనం పై నేను స్పందిస్తే... నాకు మెంటల్ అని మెంటల్ ఆసుపత్రిలో వారే నాకు చికిత్స చేయిస్తామని వాగారు... ఈ రోజు నాగేశ్వరరెడ్డి మెప్పుకోసం నన్ను గతంలో విమర్శించిన వారంతా నాగేశ్వరరెడ్డి పై అసహనంతో ఉన్నారు. నాగేశ్వరరెడ్డి పై అసహనం వున్నా పార్టీని వీడవద్దని విన్నవిస్తున్నాను. నాగేశ్వరరెడ్డి కి వ్యతిరేకంగా పోరాడండి... నాగేశ్వరరెడ్డి పనితీరుపై ప్రజలకు తెలపండి...చంద్రబాబుకు పరిస్థితి వివరించండి. నాగేశ్వరరెడ్డి పై వ్యతిరేకత పార్టీని, చంద్రబాబుని నష్టపరచకూడదు. ఇది మన ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని నష్ట పరుస్తుంది. చంద్రబాబు కూడ నాగేశ్వరరెడ్డి పై ప్రేమ తగ్గించుకుంటే మంచిదని తెలిపారు.

# కార్పొరేట్ క్లాస్ రూమ్‌లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అలాంటి వారితో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇది విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం కాదు. ఇలాంటి వాటి వలన చాలా మంది విద్యార్థులు ఉన్నత చదువులు అందుకోలేక పోతున్నారు. ఒక కార్పొరేట్ కళాశాలలో 50 మందికి ర్యాంకులు వచ్చాయని ప్రచారంలో హోరెత్తిస్తారు. అసలా కార్పొరేట్ కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదివారు..? అనే విషయం బయటకు రానివ్వరు. సుమారు 500 మంది విద్యార్థులు చదివితే.. అందులో 50 మందికి ర్యాంకులు వస్తున్నాయి. ఒక్కోసారి ఆ 50 ర్యాంకులు కూడా మూడు నాలుగు బ్రాంచ్ లకు సంబంధించి వస్తాయి. నాలుగు బ్రాంచ్ ల ర్యాంకులు కలిపితే 50 అవుతాయి. అంటే కేవలం 10 శాతం లోపు విద్యార్థులకు మాత్రమే ర్యాంకులు వస్తున్నాయి. సాధారణ కాలేజీల ర్యాంకుల పర్సంటేజీతో పోల్చితే ఇవి చాలా సాధారణమే. కానీ ప్రచారంలో తమ కార్పొరేట్ లో చదివిన విద్యార్థులు టాప్ ర్యాంకులు అంటూ ప్రచారంతో మాయ చేస్తున్నారు. అందులోనూ టెన్త్ క్లాసులో మంచి మార్కులు పొందిన మెరిట్ స్టూడెంట్స్ నీట్, జెఈఈ తదితర కోర్సులపై ఆశతో కార్పొరేట్ లో చేరుతున్నారు. బేసిక్ గా మెరిట్ స్టూడెంట్స్ కావడంతో ర్యాంకులు కూడా వారి స్వశక్తితోనే వస్తున్నాయి. కార్పొరేట్ కళాశాల కృషితో ర్యాంకులు వస్తే ఆ కళాశాలలో చేరిన 500 మందికి ర్యాంకులు రావాలి. కానీ ఇక్కడ కేవలం పదవ తరగతిలో మంచి ర్యాంకులు పొందిన విద్యార్థులు మాత్రమే ఇంటర్మీడియట్ లోను ర్యాంకులు సాధిస్తున్నారు. మరి ఇది విద్యార్థుల కృషినా లేక కార్పొరేట్ కృషా అర్థం చేసుకోవచ్చు. ఈ విషయం తెలియక చాలామంది తల్లిదండ్రులు ఫలానా కార్పొరేట్ లోనే చదివించాలని జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. అసలు ఈ కార్పొరేట్ మాయతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులకు సరైన విద్యా బోధన లేకుండా... చదవాలి, చదవాలి... నేర్చుకోవాలి... భట్టి పట్టాలి... అంటూ ఒత్తిడి చేయడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కార్పొరేట్ సంస్థల్లో చదివిన విద్యార్థుల్లో చాలామంది మానసిక వైద్యులను ఆశ్రయిస్తున్నారు. అందులో అధికంగా విద్యార్థినులు ఉండడం గమనార్హం. ఇక తల్లిదండ్రులు రకరకాల పేర్లతో అడిగే ఫీజులు కట్టలేక నానా పాట్లు పడుతున్నారు. కానీ ఆ విద్యాసంస్థల ప్రచారంలో ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థులకు ర్యాంకులు వస్తూనే ఉన్నాయి. ఆ పదుల సంఖ్యలో విద్యార్థులు ర్యాంకులు పొందితే... సాధారణం మార్కులతో పాసైన విద్యార్థులు 90 శాతం మంది ఉంటారు. ఇలాంటి వాస్తవాలు బయటకు రాకుండా మాయ చేయడమే కార్పొరేట్ టాలెంట్... బీ అలర్ట్...

# తహశీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం

**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 25 ప్రభాతవార్త :**




ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం నందు బుధవారం తహశీల్దార్ శేషా ఫణి అధ్వర్యంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషా ఫణి డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ 65 సంవత్సరాల పై బడి వయస్సు కలిగిన వారికీ ఇంటి దగ్గరకు వెళ్ళి కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణి చేయాలన్నారు. అదే విధంగా రైస్ కార్డులలో ఎవరైనా ఈకేవైసి పూర్తి చేయని వారికీ ఈకేవైసి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి రోజు ఉదయం 8.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 4.00 నుండి సాయంత్రం 8.00 గంటల వరకు డీలర్ షాప్ ల దగ్గర అందులోబాటులో ఉండాలన్నారు. డీలర్ షాప్ దగ్గర మీ ఫోన్ నంబర్లు కూడా కనిపించేలా, ప్రతి షాప్ నందు బోర్డు ను మరియు ధరల పట్టిక కలిగిన బోర్డు ను షాప్ ముందు అందరికి కనపడేలా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రెగ్యులర్ డిప్యూటీ తహిశీల్దార్ ఇ. వీరేంద్ర గౌడ్ , డిప్యూటీ తహశీల్దార్ ( పౌరసరఫరాల శాఖ), యం. చంద్ర కళ , డిప్యూటీ తహిశీల్దార్ ( ఎన్నికలు) పి. వలి బాష లు, డీలర్లు పాల్గొనడం జరిగింది.

# నిత్యవసర సరుకుల పంపిణీ ప్రక్రియలో ఎటువంటి అలసత్వం జరగకూడదు.

: మండలంలో ఈ కేవైసీ వందశాతం నమోదు కావాలి.
: ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి. : ఆదోని సబ్ కలెక్టర్



**ఆదోనిజూన్ 25 ప్రభాతవార్త :** రేషన్ కార్డు లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు (బియ్యం) పంపిణీ చేసే ప్రక్రియలో ఎటువంటి అలసత్వం ఉండకూడదని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. బుదవారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఆదోని మండలంలోని రేషన్ డీలర్లు మరియు రెవెన్యూ సిబ్బంది వారికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... ఆదోని మండలంలో 116 ఎఫ్. పి షాపులు గాను 79,400 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. వీరికి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు. సకాలంలో అందజేయాలన్నారు. షాపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉండి రేషన్ సరుకులు పంపిణీ ప్రక్రియ చేయాలన్నారు. షాప్ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని, త్రాగునీరు సదుపాయం కల్పించాలన్నారు. తూకాలలో ఏదైనా పొరపాటు జరిగిన శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ముఖ్యంగా ఈకేవైసీ సంబంధించి ఆదోని మండలం కేవలం 70 శాతం మాత్రమే పూర్తయినది నిర్ణీత గడువులోపు వంద శాతం ఉత్తీర్ణత చేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి మరియు దివ్యాంగులకు ఒకటో తారీకు కంటే ముందస్తుగా 26వ తేదీ నుండి 30 తేదీ వరకు లోపలే రేషన్ సరుకులు డోర్ డెలివరీ పంపిణీ చేయాలని సూచించారు. అలాగే ఎప్పటికప్పుడు వారంలో నాలుగైదు రోజులు ఎఫ్. పి షాపులు ఆకస్మికా తనిఖీ చేయాలని తహసిల్దార్ వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్,పౌర సరఫరాల శాఖ ఉప తహసిల్దార్ రుద్ర గౌడ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశైలం తాత రథోత్సవం..!





**ఆస్పరి,జూన్ 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో కొలిచే వారికి వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశైలం తాత రథోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీశైలం తాత 14వ సమారాధన సంధర్భంగా ఆలయంలో ఉదయం శ్రీశైలం తాత సమాధిని ప్రత్యేక పూలతో అలంకరించి గంగపూజ, ఆకుపూజ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అయిదు గంటలకు స్థానిక ఆలయం నుంచి రథోత్సవాన్ని ఆంజనేయస్వామి దేవాలయం వరకు లాగి అక్కడ పూజలు నిర్వహించి అనంతరం రథోత్సవం యధాస్థానానికి చేరుకుంది. ఈ రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాలే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశైలం తాతకు మొక్కులు తీర్చుకొని కానుకలు సమర్పించారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. రాత్రి 9 గంటలకు రాష్ట్రస్థాయి భజన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన భజన టీంలకు బహుమతులు అందజేశారు. శ్రీశైలం తాత సమారాధన కార్యక్రమానికి తాత వంశీకులు ప్రతిఏటా పాల్గొంటారని గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, మల్లికార్జునరెడ్డి, చిన్న అయ్యప్ప, మనోహం రెడ్డి, పూజారి రవిస్వామి, రంగస్వామి, నర్సిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బొజ్జ నర్సింహులు, డీలర్ తిక్కయ్య, డిష్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు చర్యలు..

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు ..

**కర్నూలు జూన్ 25 ప్రభాతవార్త :** బుధవారం నగరంలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ప్రధాన ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్రబాబు తెలిపారు. బుధవారం ఆయన మున్సిపల్, ఆర్ బి శాఖల అధికారులతో కలిసి వివిధ ప్రాంతాల్లో కూడళ్ల ఏర్పాటుకు ప్రదేశాలను పరిశీలించారు. ఆనంద్ థియేటర్ వద్ద కిసాన్ ఘాట్ బంగారు పేట వెళ్ళే రహదారిలో, కొత్త బస్టాండ్ సుందరయ్య కూడలి, వై.జంక్షన్ ప్రాంతాల్లో కూడళ్ళ ఏర్పాటుకు, గాయత్రీ ఎస్టేట్ విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు కూడలి కుదింపునపు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఆర్ బి యస్ఈ మహేశ్వర్ రెడ్డి, డిఈఈ సాయిరాం, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జి ఎస్ఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, గిరిరాజ్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ ఖాసిం వలి, తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పేటలో నాటుసార స్థావులపై దాడులు



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 25 ప్రభాతవార్త:** నవోదయం కార్యక్రమంలో భాగంగా ఈరోజు బంగారు పేటలోని నాటు సారా సావరాలపై దాడులు నిర్వహించడం జరిగినది ఈ దాడులలో కుమారు 1050 లీటర్ల నాటు సారా తయారీకి ఉపయోగపడు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది మరియు 20 లీటర్ల నాటు సారా కలిగివున్న ఒక మహిళను అరెస్టు చేయడం జరిగినది నీలి శికారి లక్ష్మి (బంగారు పేట) ని అరెస్టు చేసి రిమాండ్కు పంపడమైనది తదుపరి నాటు సారా తయారు చేయడం రవాణా చేయడం అమ్ముట చట్టరీత్యా నేరమని తెలిపి నాటు సారాను పూర్తిగా మానుకోవాలని నాటు సారా లేని ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలియజేయడమైనది. ఈ దాడులలో అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సుభాషిని, సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# స్త్రీకి మాతృత్వం దేవుడిచ్చిన వరం



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 25 ప్రభాతవార్త :** ఉదయం కర్నూలు నగరంలోని వెంకన్నబాయి అంబెడ్కర్ నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో జరుగుచున్న సంచార చికిత్స కార్యక్రమన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు తనిఖీ చేశారు.. అనంతరం గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీకి మాతృత్వం దేవుడిచ్చిన వరం,బిడ్డకు జన్మనివ్వడం స్త్రీకి పునర్జన్మగానే చెప్పవచ్చు, సాధారణ ప్రసవం తల్లి బిడ్డ ఆరోగ్యానికి మంచిది,ప్రస్తుతం ఆధునికీ పోకడలతో కొంత మంది మూడనమ్మకాలు ,జాతకాల పేరిట ముహూర్తం చూసి ముందస్తు ప్రసవాలకు మొగ్గు చూపుతున్నారు, తల్లి,బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదమని తెలిసినా ఆపరేషన్లు చేయించుకుం టున్నారు. తల్లి కడుపులో నవమాసలు ఉంది శరీర ఎదుగుదలతో భూప్రపంచంలోకి అడుగుపెట్టాల్సిన శిశువులు అరకొర ఆరోగ్యం తోనే బయటకు వస్తున్నారు, అంతిమంగా అటు తల్లికి,శిశువుకు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నాగరాజు సామాజిక ఆరోగ్య అధికారి సుమధుర, ఆరోగ్య కార్యకర్త భీమేశ్వరి, ఆశా మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన గుండం



**సంజామల, జూన్ 25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సిఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని బుధవారం గుండం సూర్య ప్రకాష్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మండలంలోని పలు సమస్యలపై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డితో పాటు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి గుండం సూర్యప్రకాష్‌రెడ్డి చర్చించారు. మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్నా జగన్ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. మండలంలో కార్యకర్తలు నాయకులు చురుగ్గా ఉండాలని జగన్ తెలిపారు. అదేవిధంగా మండల నాయకులు, కార్యకర్తలకు అండగా ఉండాలని కార్యకర్తల సమస్యలు పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.

# యువత భారత రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

– సెట్కూరు సీఈవో డా.కే వేణుగోపాల్



**కర్నూలు విద్య, జూన్ 25, ప్రభాతవార్త:** జిల్లా యువజన సంక్షేమశాఖ మరియు జిల్లా సాంస్కృతిక పర్యాటకశాఖలు డాక్టర్స్ కాలనీలోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో సంవిధాన్ హత్య దివస్‌ను పాటించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరాశాంతి ఆధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెట్కూరు కార్యనిర్వాహణ అధికారి డా.వేణుగోపాల్, జిల్లా సాంస్కృతిక పర్యాటకశాఖ అధికారి విజయ, రిటైర్డు అధ్యాపకులు రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా డా.ఇంతిరాశాంతి మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించడం అనే తప్పిందం కారణంగా ఇందిరాగాంధీ తన ప్రాబల్యాన్ని కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ (అత్యవసర పరిస్థితి) 1975 జూన్ 25 నుండి అమలులోకి వచ్చి 1977 మార్చి 21 వరకు అంటే 21 నెలల పాటు కొనసాగిందన్నారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన జూన్ 25 సంవిధాన్ హత్యదివస్‌గా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని తెలిపారు. జిల్లా సాంస్కృతిక పర్యాటకశాఖ అధికారి విజయ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల్లో చైతన్యం తేవడం కోసం సంవత్సరకాలం పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని అందులో అన్నివర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రధాన వక్త పదవి విరమణ చేసిన అధ్యాపకులు రమేష్ మాట్లాడుతూ భారత దేశంలో ఇప్పటికి మూడు సార్లు ఎమర్జెన్సీ విధించినప్పటికి రెండు సార్లు యుద్దాల కారణంగా విధిస్తే 1975 జూన్ 25న ఇందిరాగాంధీ తెచ్చిన ఎమర్జెన్సీ చరిత్ర పుటల్లో నిలిచిందన్నారు. కేవలం ఈ చర్య కారణంగా ఆ తరువాత వచ్చిన ఎన్నికల్లో తీవ్ర పరాభావాన్ని మూటగట్టుకోవాల్సి వచ్చిందని శక్తివంతమైన ప్రధానిగా పేరుగాంచిన ఇందిరాగాంధీ భారత దేశ చరిత్రలో లిఖించిన చీకటి అధ్యాయంగా ఎమర్జెన్సీ కాలం నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు మాదన్న, నాగరత్న, వెంకటస్వామి, నాగేశ్వర్‌రావు, రోషన్న, సోమశేఖర్, షాజిదాబీ, సుజాత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పొంచివున్న ప్రమాదం



**సంజామల, జూన్ 25, ప్రభాతవార్త:** సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని పడకాల ఉపాధ్యాయులు అందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులకు ఫిర్యాదు ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఏదైనా ప్రమాదం జరగకముందే సమస్య పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

# మాజీ సి.ఎం.జగన్‌ను కలిసిన వైసిపి నాయకులు



**తుగ్గలి,జూన్ 5,ప్రభాతవార్త:** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని తాడెపల్లిలో వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నగేష్‌యాదవ్, మాజీ జడ్పిటిసి రాష్ట్ర వైసిపి ఎస్టీ విభాగపు జోనల్ అధ్యక్షుడు నారాయణనాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. జగన్‌మోహన్‌రెడ్డి వారిని అప్యాయంగా పలుకరించి జిల్లా రాజకీయ పరిస్థితులపై ఆరా తీశారని వారు తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో పార్టీ కార్యాక్రమాలు భవిషత్తులో మరింత చురుగ్గా సాగుతాయన్నారు. తమ నాయకుని పర్యటలను కూటమి ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని వీటిని వైసిపి నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారన్నారు. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు మరింత విస్తృతంగా ఉంటాయని వారు తెలిపారు.

# మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి




**ఆత్మకూరు, జూన్ 25, ప్రభాతవార్త:** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్సైంజ్ ఇన్‌స్పెక్టర్ ఈ.మోహన్‌రెడ్డి అన్నారు. బుదవారం పట్టణంలోని ఆదిత్య జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలు, వాటి దుష్పరిణాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల ప్రొహిభిషన్, ఎక్సైంజ్ సూపరింటెండ్ ఎస్ రవికుమార్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. యువతి, యువకులు మాదక ద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు తయారు చేసిన, రవాణా చేసిన, అమ్మిన 14405, 9440902585, 8328307774, 9177299067 సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాయుడు, అద్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఐపిఆర్ఓ

**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**

సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లా డిఐపిఆర్ఓగా సిహెచ్.పురుషోత్తం పూర్తి అదనపు బాధ్యతలను రెండురోజుల క్రితం స్వీకరించిన విషయం విదితమే.. ఈ సందర్భంగా ఆయన బుధవారం జిల్లా కలెక్టరు జి.రాజకుమారిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



# నిలిచిపోయిన అదనపు గదుల నిర్మాణానికి మోక్షమెప్పుడో



**కొలిమిగుండ్ల, జూన్ 25, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అదనపు గదుల కోసం నాడు నేడు కింద గత ప్రభుత్వం మంజూరు చేసిన గదుల నిర్మాణ పనులు ప్రభుత్వం మారి కూటమి ప్రభుత్వం ఏర్పడడం వల్ల మన బడి మన భవిష్యత్తుగా పేరు మార్చి ప్రభుత్వ పాఠశాలలు నడుపుతున్నారు. అదనపు గదుల నిర్మాణం మధ్యలో అగిపోయింది. నిరుపయోగంగా మారే అవకాశం ఉందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. విద్యాశాఖమంత్రి నారా లోకేష్ చొరవ తీసుకొని అగిపోయిన అదనపు గదుల నిర్మాణాలను మనబడి మన భవిష్యత్తు కింద ప్రభుత్వం నిధులు మంజూరు చేసి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

– ఎస్ఐ మారుతి



**హొలహర్వి, జూన్25, ప్రభాతవార్త;** ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మారుతి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో వట్లోడారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు, ఏటీఎం నంబర్లు అడిగితే ఇవ్వొద్దని ప్రజలకు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు చెబితే బ్యాంకు ఖాతాలో నగదు దోచుకుంటారని ఆయన తెలిపారు. కావునా ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే మండలంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సి.ఎం.చంద్రబాబును కలిసిన తుగ్గలి నాగేంద్ర దంపతులు



**తుగ్గలి,జూన్ 25,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును టిడిపి కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, జడ్పీటిసి సభ్యురాలు వరలక్ష్మి విజయవాడలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా వారు తుగ్గలి మండలంలో బాలుర బాలికల రెసిడెన్సియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. దీనికి సి.ఎం.సానుకూలంగా స్పంధించి రెసిడెన్సియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు.

# వైఎస్.జగన్‌ను కలిసిన శిల్పాచక్రపాణిరెడ్డి

**నంద్యాల జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**



కాతాడేపల్లిలోని వైఎస్ఆర్ సిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహిం చారు. ఈ సమావేశం అనంతరం వైఎస్.జగన్‌ను శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి కలిశారు.

# చిప్పగిరి మండలానికి ఒక కోటి 20 లక్షలు మంజూరు

: టిడిపి సీనియర్ నాయకుడుఏరూరు చంద్ర



**చిప్పగిరి, జూన్,25, ప్రభాతవార్త :** ఉపాధి హామీ పథకం నిధుల నుండి చిప్పగిరి మండలానికి సిసి రోడ్ల నిర్మాణాలకు ఒక కోటి 20 లక్షల రూపాయలు మంజూరైనట్లు, టిడిపి సీనియర్ నాయకుడు అదుర్స్ ఏరూరు చంద్ర పేర్కొన్నారు. బుధవారం జిల్లా జడ్పిటిసిల సంఘం మాజీ అధ్యక్షుడు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు చిప్పగిరి మండలం పంచాయతీరాజ్ జేఈ సోమప్ప ను, కుందనగుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం, బంటనహళ్ సర్పంచ్ కుమారుడు సురేష్ తో కలిసి పంచాయతీరాజ్ జెఈ కలవగా, సిసి రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరైనట్లు త్వరలో ఆయా గ్రామాలకు అవసరమైన నిధులతో ఎస్టిమేషన్లు తయారుచేసి పనులు చేపడతామన్నారు. అనంతరం అదుర్స్ చంద్ర మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చిప్పగిరి మండలానికి కోట్లలో సిసి రోడ్ల డ్రైనేజీ నిర్మాణాలకు మంజరై అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నాడు అన్నారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. చిప్పగిరి మండలం మాజీ జడ్పిటిసి సభ్యులు ఏలూరు మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళను లక్షాధికారిణిని చేయడమే లక్ష్యం



**ఆదోని జూన్ 25 ప్రభాతవార్త**

ప్రతి మహిళను లక్షాధికారనీ చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి తెలిపారు. బుధవారం ఆదోని పట్టణ నిర్మూలన సంస్థ మెప్మ ఆర్. పి లకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ట్యాబ్ లు ఇవ్వడం ద్వారా ఈ గ్రూపులో ఉన్న ప్రతి సభ్యులకి కూడా సరైనటువంటి సదుపాయాలు కల్పించడంలో మెరుగుపడుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఆర్. పి లు డేటా ఎక్కించడానికి తొందరగా వీలు కావటం జరుగుతుందని ఈ విధంగా చేయడం కారణంగా అనేక మంది మహిళలకు బ్యాంక్ లోన్ తీసుకొని వ్యాపారాలు చేసుకోనీ కుటుంబాలు పోషించుకునే స్థాయికి వస్తున్నారని తెలియజేశారు. అదేవిధంగా ఆర్పీలు మరింత ఉత్సాహంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలి అని కోరారు.

# మాజీ సీఎం జగన్‌ని కలిసిన వైసీపీ మహిళా అధ్యక్షురాలు

– కార్యకర్తలకు అండగా నిలవాలని పిలుపునిచ్చిన జగన్
– కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్



**ఆలూరు, జూన్25, ప్రభాతవార్త;** కార్యకర్తలకు అండగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సూచించినట్లు కర్నూలు జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆమె వైకాపా అధ్యక్షులు, మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు భక్త కనకదాసు మెమోంటోను అందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి యేడాది గడిచినా రాష్ట్ర అభివృద్ధి మాత్రం ఎక్కడా జరగలేదన్నారు. సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని మాజీ సీఎం పిలుపునిచ్చినట్లు ఆమె తెలిపారు. మాజీ సీఎంతో పాటు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు సజ్జల రామకృష్ణారెడ్డి, పేర్ని నాని, రాయలసీమ రీజినల్ ఇన్‌చార్జి సతీష్‌రెడ్డి, లక్ష్మిపార్వతిని కూడా కలిసినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ, వైకాపా సీనియర్ నాయకులు మార్లమడికి కృష్ణమోహన్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.